https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం / మే 07 / 2023

https://vijayamdaily.com






# తక్షణమే అంటే.. ఎన్ని రోజులు..?

- నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి
- అమ్మకు అన్నం పెట్టనోడు... పిన్నమ్మకు గాజులు చేయిస్తాడా
- మోడల్ రైతులంటూ పక్క రాష్ట్రాల్లో చూపించి మోసం చేస్తున్నారు
- ఎంఎస్‌పీ ధరతో కొనుగోలు చేస్తే ఏ "బంధు" అవసరం లేదు
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఖమ్మంలో భారీగా రైతు భరోసా యాత్ర
- కలెక్టరేట్ ఎదుట పొంగులేటి అనుచరులకు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఒక వైపు అకాల వర్షాలు వచ్చి చేతికందిన పంటలు నీళ్ల పాలు అవుతుంటే, ఆ పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన సీఎం కేసీఆర్ మన రాష్ట్రాన్ని వదిలేసి పక్కరాష్ట్రంలో సంబరాలు చేస్తున్నారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. తక్షణమే కొనుగోలు చేస్తామని గొప్పలు చెబుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే అంటే ఎన్ని రోజులని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై శనివారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతు భరోసా యాత్రకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులను మోడల్ రైతులు అంటూ, బీఆర్ఎస్ పార్టీ పెట్టి మహారాష్ట్రలో కేసీఆర్ చూపిస్తున్నారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై శనివారం ఖమ్మంలో శ్రీనన్న రైతు భరోసా యాత్రను శ్రీకారం చుట్టారు. తొలుత పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన నివాసం నుంచి భారీగా ర్యాలీలో గోపాలపురం లో ఉన్న కలెక్టరేట్ సమీకృత కార్యాలయం వరకు ట్రాక్టర్, ఎడ్ల బండి తో వెళ్లారు. 2లో..

# ధాన్యం సేకరణ జాప్యం చేస్తే చర్యలు తప్పవు

- అప్పటికే చాలా ఆలస్యం అయింది.. వేగవంతం చేయండి
- సేకరణ.. రవాణా పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు..
- సంబంధిత అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ.



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లాలో వరి ధాన్యం సేకరణ, రవాణా పై అధికారుల అలసత్వంపై రవాణా శాఖ మంత్రి పువ్వాడ ఆగ్రహం వ్యక్తం చేశారు. 7లో..

## ఆత్మహత్యలు లేని తెలంగాణ

# కాంగ్రెస్ లక్ష్యం

- ఇందిరమ్మ రాజ్యంలో చేనేతరంగానికి పెద్దపీట
- చేనేత కార్మికుల ఆత్మహత్యలకు పాలకులు తలదించుకోవాలి
- చేనేత సమస్యలపై దీక్ష చేస్తున్న కార్మికుల పోరాటానికి భట్టి మద్దతు
- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సిఎల్పీ నేత భట్టి సంఘీభావం
- 51వ రోజు పోచంపల్లిలో కొనసాగిన పాదయాత్ర



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఆత్మహత్యలు లేనటువంటి చేనేత కార్మికుల జీవితాలను చూడటమే కాంగ్రెస్ లక్ష్యంగా రానున్న ఇందిరమ్మ రాజ్యంలో చేనేత రంగానికి పెద్ద పీట వేస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. భూదాన్ పోచంపల్లి మండలంలో కేంద్రంలో చేనేత సహకార సొసైటీ కార్యాలయం ఎదురుగా చేనేత సమస్యలపై దీక్ష చేస్తున్న కార్మికుల పోరాటానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా శనివారం సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రంలో చేనేత రంగాన్ని మరింత ఎక్కువగా ప్రోత్సహించడానికి 2లో..



# క్రీడాల్లో తెలంగాణ ముందుండాలనేదే లక్ష్యం

- ఊరూరా క్రీడాప్రాంగాణాలను ప్రారంభించాం
- ఖమ్మం జిల్లా క్రీడాకారులకు పెట్టిన పేరు
- టెన్నిస్ క్రీడా ప్రాంగణం ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్రం క్రీడాపోటీల్లో ముందుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే ఊరూరా క్రీడాప్రాంగాణాలను ఏర్పాటు చేశామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.96లక్షల వ్యయంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన 3 సింథటిక్ టెన్నిస్ కోర్టులను మంత్రి పువ్వాడ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 7లో..

# ఆత్మహత్యలు లేని తెలంగాణ కాంగ్రెస్ లక్ష్యం

ఇవ్వాల్సిన సబ్సిడీ రాయితీలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జియో విధానం తీసుకువచ్చి అనేక కొర్రీలు పెట్టడం దుర్మార్గమని జియో టాకింగ్ పేరుతో రాష్ట్రంలో కేవలం 17 లక్షల మంది చేనేత కార్మికులు మాత్రమే ఉన్నారని తక్కువ చూపించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో చేనేత కార్మికులకు 350 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉన్నదన్నారు. రాష్ట్రంలో నేత కార్మికులు ఆత్మహత్య చేసుకునే దుస్థితి తీసుకువచ్చిన పాలకులు తలదించుకోవాలన్నారు. చేనేత ఆకలి చావులు వారి సమస్య కాదని అది సామాజిక సమస్యగా గుర్తించాలన్నారు. చేనేత రంగాన్ని ఆదుకోకుంటే సమాజానికి పెద్ద నష్టమని భావించిన స్వర్గీయ వైయస్సార్ అనేక సబ్సిడీలు రైతులు తీసుకొచ్చారని వెల్లడించారు. చేనేతరంగాన్ని వ్యాపార కోణంతో చూడకుండా నాగరికత అంశంగా ప్రభుత్వం గుర్తించి వారికి అందివ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహాలు జాప్యం జరగకుండా ఇవ్వాలన్నారు. చేనేత నూలుపై కేంద్ర ప్రభుత్వం విధించే జిఎస్టి 18%, రాష్ట్ర ప్రభుత్వ విధించే నాలుగు శాతం పన్నులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లై చట్టం తీసుకొస్తే నేత కార్మికులకు సమగ్రమైన నిధులు వస్తాయని, పరిహారం కోసం పదిలక్షలు ఇవ్వాలని కోరుతున్న చేనేత కార్మికుల కోరిక చాలా చిన్నదిగా ఉంటుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత నూలుపై ఇచ్చే సబ్సిడీ సక్రమంగా ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు నెలలకు ఒకసారి అందిస్తామని వెల్లడించారు. మరమగాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని కోరుతున్న నేత కార్మికుల కోరికను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పోచంపల్లి మండల కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్న 10 మంది చేనేత ఏమీ లేదు కార్మికుల కుటుంబాలకు ఇచ్చే పరిహారం మూడేళ్లు ఇవ్వకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యంపై మండి పడ్డారు. బాధిత కుటుంబాలకు తక్షణమే పరిహారం విడుదల చేయాలని సమావేశంలో త అధికారులతో మాట్లాడుతానని వారికి భరోసా ఇచ్చారు. రైతు భీమా తరహా లోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేనేత బీమా పథకం తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి రావలసిన సబ్సిడీ సకాలంలో ఇవ్వడం లేదని అడిగినందుకు చేనేత సొసైటీ పాలకవర్గ సభ్యులపై పెట్టినటువంటి అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకపోతే ఆరు నెలల్లో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కేసు ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. సహకార సంఘం ఎన్నికలు జరపకుండా ప్రభుత్వ అప్రజా సామికంగా వ్యవహరించడం తగదని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న పదిమంది చేనేత కుటుంబాలకు అందాల్సిన పరిహారం ప్రభుత్వం మూడేళ్లుగా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. పదిమంది బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 వేల చొప్పున తాను ఆర్థిక సాయం అందిస్తానని ప్రకటించి వారికి ఓదార్పు కలిగించారు.

### కనీస వేతన చట్టం అమలు చేయకపోవడం పెద్ద నేరం

పార్లమెంట్లో చేసిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం పెద్ద నేరంగా భావించాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ చేయాలని భూదాన్ పోచంపల్లి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో శాంతియుతంగా నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులతోపాటు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టు పంచాయతీ కార్యదర్శులను కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి లేఖ రాస్తానని వెల్లడించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కనీస వేతనం నిర్ణయం పై సమీక్షలు జరపడం లేదని అన్నారు. సమీక్షలు జరగకపోవడం వల్ల పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నిర్ణయం కాకపోవడంతో కార్మికులు ఉద్యోగులు నష్టపోతున్నారని దీనికి ప్రభుత్వం కావాలని చేస్తున్న కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయకుంటే ఐదు నెలల తర్వాత అధికారంలోకి వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను, కాంట్రాక్టు పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పోచంపల్లిలో 51వ రోజు కొనసాగింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేనేత సమస్యలపై చేసిన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి వారి పోరాటానికి మద్దతు ప్రకటించారు. ఆ తర్వాత చేనేత కార్మికుడు వేముల శ్యామ్ ఇంటికి వెళ్లి చీరలను నేయడం కోసం చేనేత కార్మికులు పడుతున్న శ్రమ, చేనేత మగ్గాలు, చీరలు వేసే విధానాన్ని ప్రత్యక్షంగా నేస్తు పరిశీలించారు. ఒక చీర తయారు కావడానికి ఎంతమంది పనిచేస్తారని ఎన్ని రోజులు పడుతుందని అడిగి వారిని తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి అందుతున్న రాయితీలు ప్రోత్సాహకల గురించి ఆరా తీశారు. ఆ తర్వాత శ్యామ్ ఇంట్లో మూడు చీరలను ప్రియాంక గాంధీ కి బహుకరణ చేయడానికి ఖరీదు చేశారు. ఆ తర్వాత సూరపల్లి రాము నేత కార్మికుడు పాదయాత్రకు ఎదురుగా వచ్చి తాను నేస్తున్న ఇక్కత్ చీరలను చూడాలని భట్టి విక్రమార్కను ఆయన ఇంట్లోకి తీసుకువెళ్లి చూపించారు. చీరలు తయారు చేయడానికి నూలుకు ఇచ్చే సబ్సిడీ రాయితీలు రావడంలేదని కేంద్ర ప్రభుత్వం 18 శాతం జీఎస్టీ విధిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు శాతం పన్నులు వేస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పన్నులు వేయకుండా ప్రత్యేక రాయితీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే తిరిగి మా బతుకులు బాగుపడతాయని, ఇందుకు ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించుకుంటామని అన్నారు. ఆ తర్వాత కొబ్బరి బోండాలు అమ్ముతున్న భారతమును గెలిచి ప్రభుత్వం ఇల్లు ఇచ్చిందా అని అడిగారు. తనకు ఇల్లు రాలేదని ఇంట్లో చదువుకున్న కొడుకుకి కొలువు కూడా రాకపోవడంతో గడ్డాలు పెంచుకొని రోడ్డుమీద తిరుగుతున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. కొబ్బరి బోండాలు అమ్ముకున్న డబ్బులతో కుటుంబాన్ని సాకుతున్నాని, తమకు ఏమైనా సాయం చేయించాలని వేడుకున్నది. ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. పోచంపల్లి నుంచి బాటసింగారం వరకు కొనసాగిన పాదయాత్రకు జనం నీరాజనం పలికారు. దారి పొడవున సమస్యలు ఆలకిస్తూ పాదయాత్ర కొనసాగించారు. జలాల్పురం గ్రామం సర్వేనెంబర్ 80లో 90 ఎకరాల భూమిని వంద సంవత్సరాల నుంచి సేద్యం చేసుకుంటున్నా వారికి పట్టాలు ఇవ్వకుండా ఇంగ్లీష్ మరియు ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కి అలినేషన్ చేశారని గ్రామస్తులు సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు గోడు వెల్లబోసుకున్నారు. రెవిన్యూ రికార్డులో అటవీ భూమి గా నమోదై ఉందని చెప్పి పట్టాలు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెట్టగా నల్లగొండ కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఆ తర్వాత కొలతలు చేయించి పోరంబోకు భూమిగా సేత్వార్లో ఉన్నదని రికార్డు ఇచ్చారు. రెవిన్యూ భూమి గా పరిగణించిన ప్రభుత్వం 100 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న రైతులకు కాకుండా ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కి కేటాయించి తమకు అన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో బాధిత రైతులు ఉపేందర్ గౌడ్, పాలకూల రాజు, హరి ప్రసాద్ గౌడ్, కొయ్యడ లోకేష్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వరయ్య, నరసింహ తదితరులు ఉన్నారు.

---

# తక్షణమే అంటే.. ఎన్ని రోజులు..?

మొదటి పేజీ తరువాయి..

అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలతో మొక్కజొన్న, వరి పంట నష్టపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు ఎలాంటి తక్షణం సహాయం అందించలేదన్నారు. అమ్మకు అన్నం పెట్టనోడు... పిన్నమ్మకు గాజులు చేస్తాడా అంటూ.. ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన చేసి ఎన్ని రోజులైంది..? తక్షణమే అంటే.. ఎన్ని రోజులు అంటూ..? కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నష్టపోయిన రైతులకు రూ.10 వేలు ఇస్తామని ఎన్ని రోజులు అయిందో ప్రభుత్వమే చెప్పాలన్నారు. రైతుల పంటను ఎంఎస్ పీ ధరకు కొనుగోలు చేసే, ఏ బంధు అవసరం లేదన్నారు. అకాల వర్షాలకు పంట పొలాల్లో తడిసిన ధాన్యాన్ని రాజకీయ విపక్ష లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఎకరాకు రూ. 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి హామీ రుణ మాఫీ వెంటనే అందించి రైతులను ఆదుకోవాలన్నారు. అనంతం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్లకు అందజేశారు.

### అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు..

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉదయం 11.00 తన నివాసం నుంచి పెద్ద ఎత్తున జన సమూహంతో కలిసి యాత్ర ప్రారంభించారు. కాలినడక



ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అకాల వర్షాలతో దెబ్బతిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ముందుకు సాగారు. శ్రీ శ్రీ విగ్రహం నుంచి కాలినడక ద్వారా నూతన కలెక్టరేట్స్ వరకు యాత్ర కొనసాగించారు. యాత్ర మధ్యలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటించి ఎన్ని రోజులు గడుస్తున్నాయి..? తక్షణమే అంటే ఎన్ని నెలలు..? అంటూ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ రైతు భరోసా యాత్రకు వివిధ మండలాల నుంచి భారీగా రైతులు తరలివచ్చారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రాక్టర్, ఎడ్ల బండి నడుపుతూ కూడా తన నిరసన వ్యక్తం చేశారు.

### రైతు భరోసా యాత్రలో ఉద్రిక్తత...

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతు భరోసా యాత్రలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్తత ఏర్పడింది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ కలెక్టరేట్ లోపల వెళుతున్న నేపథ్యంలో పోలీసులు అడ్డుకున్నారు. లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయటంతో ఒక్కసారిగా పొంగులేటి అనుచరులు లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కొంతమందినే లోపలకు అనుమతించారంటూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఎదుట రైతులు చేతుల్లో మొక్కజొన్న వరి ధాన్యాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ రైతు భరోసా యాత్రలో మాజీ ఎంపీ పొంగులేటి తో పాటు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, విజయ భాయి ,కోటా రాంబాబు, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆది నారాయణ, ఊకంటి గోపాలరావు తదితరులు ఉన్నారు.

# ప్రియాంక గాంధీకి పోచంపల్లి చీరలు

**ప్రియాంకగాంధీకి బహుకరించాలని ఖరీదు చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

**పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 51వ రోజు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలో చేనేత కార్మికులతో సమావేశమైన సీఎల్పీ నేత భట్టి**

**చేనేత కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న భట్టి విక్రమార్క**

**బిఆర్ఎస్ పరిపాలనలో చేనేతకు అందుతున్న ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాల గురించి అడిగి తెలుసుకున్న సీఎల్పీ నేత భట్టి**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి పోచంపల్లి చీరలను బహుకరించాలని నిర్ణయించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆ చీరలను కొనుగోలు చేశారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 51వ రోజు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలో చేనేత కార్మికులతో సమావేశమైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేనేత కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పరిపాలనలో చేనేతకు అందుతున్న ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేక చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని మూడేళ్లుగా వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన పరిహారం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన చేనేత కార్మికుల మాటలు విని చలించిపోయిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేక చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. మూడేళ్లుగా వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన పరిహారం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన చేనేత కార్మికుల మాటలు విన్న భట్టి విక్రమార్క వారి మాటలకు చలించిపోయారు. చీరలు తయారు చేయడానికి చేనేత కార్మికులు పడేటువంటి శ్రమ, చీరలు తయారు చేసే మగ్గాలను, నేతన్నలు నేసే విధానాన్ని ప్రత్యక్షంగా వాటిని నేస్తూ పరిశీలించారు. పెద్ద ఎత్తున గుమ్మిగూడిన చేనేత కార్మికులు కాంగ్రెస్ పార్టీ పక్షాన చేనేత రంగాన్ని బ్రతికించాలని భట్టిని వేడుకున్నారు. చేనేత కార్మికులకు కాంగ్రెస్కు విడదీయని అనుబంధం ఉందని చెప్పిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మూడు రంగుల జెండాలో మధ్యలో ఉన్న చరకానే దీనికి సజీవ సాక్ష్యం అని ఉదహరించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పోగొట్టడానికి ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవడానికి చేనేత స్వయం ఉపాధి పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందని, దీని ద్వారా నిరుద్యోగ సమస్యను కొంతమేరకు తగ్గించవచ్చు



అని సీఎల్పీ నేత భట్టి చెప్పారు. హైదరాబాద్ సరూర్నగర్ లో ఈ నెల 8వ తేదీన నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ప్రియాంక గాంధీకి పోచంపల్లి చేనేత కార్మికులు నేసిన చీరలు బహుకరించడానికి సిల్క్ చీరలను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఖరీదు చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పోచంపల్లి చీరలను కొనుగోలు చేయడం తమ వృత్తిని ప్రోత్సహించినట్లుగా భావిస్తున్నామని అక్కడి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

# పేదల కోసమే సంక్షేమ పథకాలు..



- **కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణీ..**
- **117 మందికి రూ.1.17కోటట్లు, నేటి వరకు 8223 చెక్కులకు గాను రూ.77.30 కోట్లు పంపిణీ..**
- **లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి పువ్వాడ.**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

పేదల శ్రేయస్సు కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ వెల్లడించారు. ఖమ్మం వీడీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గం పరిధిలో మంజూరైన కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఇప్పటి వరకు ఖమ్మం నియోజకవర్గంలోని ఖమ్మంలో 73, రఘునాధపాలెంలో 44 మొత్తం 117 చెక్కులు పంపిణీ చేశామని, నేటి వరకు 8223 చెక్కులకు గాను రూ. 77.30 కోట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల నిధులను సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. ఇక రైతులకు 24 గంటల విద్యుత్, ఆసరా పెన్షన్లు, సాగు, త్రాగునీరు, పేద ఆడపడుచులకు కేసీఆర్ కిట్లు, ఆడపిల్ల జన్మిస్తే రూ. 13 వేలు, మగ పిల్లవాడు జన్మిస్తే రూ. 12 వేలు ప్రభుత్వం అందిస్తోందని మంత్రి వివరించారు. రైతులకు, విద్యార్థులకు, వ్యాపారస్తులకు కరెంటు కష్టాల నుండి తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ గారు తన పాలనతో విముక్తి కల్పించారని వారు తెలిపారు. ఖమ్మం నగరంలో ఏ దిక్కున చూసిన అభివృద్ధి ఏదో ఒక రూపంలో కనిపిస్తుంది అని, ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసుకున్నందుకు బీఆర్ఎస్ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రానున్న రోజుల్లో %దీ=ూ% ప్రభుత్వాన్ని గెలులిపించుకోవలని, కేసీఅర్ ని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ స్వయంగా వడ్డించారు. అనంతరం వారి కుటుంబీకులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.



## 9వ రోజు కార్యదర్శుల రంగవల్లికలతో నిరసన

**(కూసుమంచి-విజయంన్యూస్)**

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 9 రోజులుగా పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తుండగా శనివారం 9వ రోజు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెలో భాగంగా మండల అధ్యక్షుడు అంబాల అంజయ్య ఆధ్వర్యంలో వైరేటీగా నిరసన తెలిపారు. రంగవల్లికల రూపంలో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు చేపట్టే విధులు, బాధ్యతలను ప్రదర్శించారు. ఆ రంగవల్లిక చాలా అకట్టుకుంది. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం అగదని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అంబాల అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇంగ్లాండ్ ఎన్నికల్లో ఖమ్మం వాసి ఎన్నిక

### అభినందనలు తెలిపిన జర్నలిస్టులు, జిల్లా వాసులు

**ఖమ్మం స్పోర్ట్స్,మే06(విజయం న్యూస్)**

ఇంగ్లాండ్ దేశం హెూకింగ్ హెూం టౌన్ కౌన్సిల్ కు జరిగిన ఎన్నికల్లో ఖమ్మం బైపాస్ రోడ్డు, జర్నలిస్టు కాలనీకి చెందిన నాగెండ్ల నాగేంద్ర సత్తా చాటారు. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలోని జర్నలిస్టు కాలనీలో నివాసం ఉంటున్న సీనియర్ జర్నలిస్టు నాగేండ్ల శివానంద పెద్ద కుమారుడు నాగెండ్ల నాగేంద్ర ఇంగ్లాండ్ దేశంలో నివాసం ఉంటున్నారు. మే నాలుగున హెూకింగ్ హెూం టౌన్ కౌన్సిల్ ఎన్నికలో ఆయన లేబర్ పార్టీ నుంచి ప్రాతినిధ్యంవహిస్తూ పోటీలో పాల్గొన్నారు. నాగేంద్ర తన వార్డులో అత్యధిక ఓట్లు సాధించారు. దీంతో కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి ఓటమి పాలు కావడమే కాకుండా ఆ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. నాగేంద్ర వచ్చే వారం తాను విధులలో చేరడానికి ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లో హెూకింగ్ హెూం నివాసితులు నాగేంద్రకు ఆసక్తిగా మద్దతునిచ్చారు. నాగేంద్ర హెూకింగ్ హెూం నివాసితులు. ఈ సందర్భంగా నాగేంద్ర హెూకింగ్ హెూం లేబర్ పార్టీ నాయకురాలు అండీ క్లోయ్, పార్టీ అధినేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పాము కాటుతో మహిళ మృతి

**(కూసుమంచి-విజయంన్యూస్)**

పోయిలో కట్టెలకోసం వెళ్ళిన ఓ మహిళను పాము కాటువేయడంతో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన చేకూరి రేణుక(47)అనే మహిళ శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటల సమయాన గ్రామ సమీపంలో కట్టెల కోసం వెళ్ళింది. పెరట్లో ఉన్న కట్టెలను తీస్తుండగా పాము ఆమెను కాటు వేసింది.దీనితో రేణుక మృత్యువాత పడ్డారు.మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆమె మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# నేడే వంద నవ్వుల విందు నాన్ స్టాప్ నవ్వుల హంగామా

## విలేకర్ల సమావేశంలో డాక్టర్ నాగబత్తిని రవి

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో. ప్రముఖ సినీ టీవీ కళాకారులచే కామెడీ షో నేడే వంద నవ్వుల విందు నాన్ స్టాప్ నవ్వుల హంగామా. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో. ప్రముఖ సినీ టీవీ కళాకారులచే కామెడీ షో ఆదివారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమ విశిష్ట అతిథి డాక్టర్ నాగబత్తిని రవి తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ కడుపుబ్బ నవ్వించే ఈ కామెడీ షో ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఖమ్మం కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల విజేత, ముఖ్య అతిథిగా శ్రీ మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, విశిష్ట అతిథులుగా ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రదీప్ కుమార్, నవీన గ్రానైట్స్ అధినేత వేముల రవికుమార్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు మరియు ఆత్మీయ అతిధులుగా నెల నెల వెన్నెల నిర్వాహకులు ఏఎస్ కుమార్, ప్రముఖ న్యాయవాదులు జాబిశెట్టి పాపారావు, బండి వీరభద్రరావు హాజరవుతున్న ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్రీలత పుసులూరి వ్యవహరించినట్లు తెలిపారు. మొగిలి ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వంద నవ్వుల విందును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్గనైజర్ నాగసాయి, ప్రముఖ నటుడు యాంకర్ మొగిలి గుణకర్ పాల్గొన్నారు. కావున ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమ విశిష్ట అతిథి డాక్టర్ నాగబత్తిని రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కడుపుబ్బ నవ్వించే ఈ కామెడీ షో ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఖమ్మం కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల విజేత, ముఖ్య అతిథిగా శ్రీ మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ళ ప్రవీణ్ కుమార్,



విశిష్ట అతిథులుగా ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రదీప్ కుమార్, నవీన గ్రానైట్స్ అధినేత వేముల రవికుమార్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు, ఆత్మీయ అతిథులుగా నెల నెల వెన్నెల నిర్వాహకులు ఏఎస్ కుమార్, ప్రముఖ న్యాయవాదులు జాబిశెట్టి పాపారావు, బండి వీరభద్రరావు హాజరవుతున్న ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్రీలత పుసులూరి వ్యవహరించినట్లు తెలిపారు. మొగిలి ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వంద నవ్వుల విందును విజయవంతం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యేలు, అధికారులు కుమ్మక్కైయ్యారు



## రైతులను బలి చేస్తున్నారు

## గోల్ తండా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీజేపీ నేత కొండపల్లి శ్రీదర్ రెడ్డి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

పౌరసరఫరాల శాఖ టిఆర్ఎస్ శాసనసభ్యుల కుట్రలకు రైతులు బలవుతున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను అత్యంత ఆర్భాటంగా రిబ్బన్లు కట్ చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభం చేసినటువంటి శాసనసభ్యులు మిల్లర్లతో కుమ్మక్కై కొనుగోలు కేంద్రాలకు వెళ్లకుండా ముఖం చాటేస్తున్నారని శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బిజెపి సహచర నాయకులతో కలిసి తిరుమలాయపాలెం మండలం గోల్ తండా పిఎసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన కేంద్రం ప్రారంభించి 20 రోజులు దాటుతున్న ఒక్క లారీ కూడా కాంటాలు పూర్తి చేసుకోకపోవడం పట్ల ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రైతులు కొనుగోలు జరగకపోవడంతో అకాల వర్షాలకు భయపడి క్వింటా వడ్లు కేవలం 1500 కే తెగ నమ్ముకుంటున్నామని శ్రీధర్ రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ మధుసూదన్ కు శ్రీధర్ రెడ్డి ఫోన్ చేసి రైతుల ఆవేదనను వివరించారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే కొనుగోలు కేంద్రానికి లారీలు పంపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు జరగక రైతులు మండుటెండలో అలమటిస్తా ఉంటే శాసనసభ్యులకు చీమకుట్టినట్టు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. జిల్లా వ్యాప్తంగా శాసనసభ్యులు మిల్లర్లతోని రహస్య ఒప్పందం కుదుర్చుకొని రైతులను బలి చేస్తున్నారని శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. కాంటా పూర్తయిన వడ్లకు ఇచ్చిన రసీదుకు విలువ లేకుండా మిల్లర్లు క్వింటాలకు 15 కేజీల కోత విధించడం పౌరసరఫరాల శాఖ శాసనసభ్యులకు మిల్లర్లతో ఉన్న చీకటి ఒప్పందానికి నిదర్శనం అన్నారు. వెంటనే పరిస్థితిని చక్కదిద్ది కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 2060 రైతులకు అందేలా చూడాలని లేనిపక్షంలో రైతులు పండించిన వడ్లను శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో పోస్తామని శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్ర రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ ,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, బిజెపి మండల నాయకులు గుండా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభించిన ఎంపీపీ దొడ్డ

తల్లాడ మే 06 (విజయం న్యూస్)

మండల పరిధిలో అన్నారుగూడెం నుండి గోపాలపేట వరకు గల బీటీ రోడ్డు మనమత్తుల నిమిత్తం చేపట్టిన పనులను శనివారం ఉదయం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించారు.గ్రామంలో సంపూర్ణంగా రోడ్లు నిర్మించాలన్న సదుద్దేశంతో స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో సుమారు 60 లక్షల రూపాయల విలువతో కూడిన పనులను ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎన్ఎస్పీ కెనాల్ వరకు సిసి రోడ్ నిర్మాణం కొరకు గురువారం ఉదయం శంకుస్థాపన చేసి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన మండలంలో శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అభివృద్ధి కొరకు ఆయన శక్తికి మించి సహాయ సహకారాలు అందిస్తున్నారని ప్రజల్లో నిత్యం ఉంటూ ప్రజాసేవ కోసమే పాటుపడే వ్యక్తిని మరల మనం గెలిపించుకొని మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు.





# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయండి

## అల్లిపురం, వైఎస్ఆర్ కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం, మే 6(విజయం న్యూస్):

డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచి, త్వరితగతిన లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్లిపురం, వైఎస్సార్ నగర్ లో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. అల్లిపురంలో 8 బ్లాకుల్లో 192 గృహాలను జి ప్లస్ 2 పద్దతిలో నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. 168 గృహాల పనులు ప్రారంభించగా, ప్లాస్టరింగ్ దశకు చేరుకున్నట్లు తెలిపారు. బ్లాకుల వారిగా పనులు పూర్తిచేసి, పూర్తి అయిన బ్లాకులను వెంట వెంటనే అందజేయాలన్నారు. వైఎస్ఆర్ నగర్ లో 4 బ్లాకుల్లో జి ప్లస్ 2 పద్దతిలో 96 గృహాలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇట్టి గృహాల్లో ప్లాస్టరింగ్, మిగులు పనులు చేపట్టాల్సి ఉందని అన్నారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు త్వరగా పూర్తయితే బిల్లులు వెంటనే వస్తాయని ఆయన తెలిపారు. వర్కర్లను పెంచాలని, అన్ని బ్లాకుల్లో పనులు చేపట్టాలని ఆయన అన్నారు. పనుల్లో రోజువారి పురోగతి ఉండాలని, అధికారులు రోజూ పనులు జరిగేట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం కావున అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్వో శిరీష, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, డిఇ చంద్రశేఖర్, డబల్ బెడ్ రూమ్ డిఇ టి. కృష్ణారెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు తదితరులున్నారు.



# వర్షం వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

## ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పాలడుగు భాస్కర్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతుల వెంటనే ఆదుకోవాలని సి పిఎం పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి పాలడుగు భాస్కర్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం సిపిఎం పార్టీ ఆఫీసు నందు మధిర నియోజకవర్గం సమావేశం చింతలచెరువు కోటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షం వల్ల రైతులకు చేతికి వచ్చిన పంట తడిసినష్టం జరిగిందని, ఈ నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని, వర్షం వల్ల తడిసిన మొక్కజొన్న, వరి పంటలను వెంటనే కొనుగోలు చేయాలని, మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన పంటను వెంటనే గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, పంట నష్టానికి ఎకరానికి పదివేల రూపాయలు చెల్లిస్తానని హామీని అమలు పరచాలని కోరారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు పరచాలని, వరి కొను గోలులో తరుగు శాతాన్ని తీసివేయాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు, పండించిన పంటను వెంటనే కొనుగోలు చేసి, రైతులు ఖాతా లో వెంటనే డబ్బులు వేయాలని కోరారు, ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, బండి పద్మ, దొండపాటి నాగేశ్వరరావు మడిపల్లి గోపాలరావు, దివ్వల వీరయ్య, మండల కమిటీ సభ్యులు మండల కార్యదర్శులు పూర్తికాలం కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఛలో సరూర్ నగర్'కు తరలిరండి

- యువత పెద్ద ఎత్తున కదలిరావాలి:
- విలేకర్ల సమావేశంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవి
- పాదయాత్ర 600 కిలోమీటర్ల పూర్తి అయిన సందర్భంగా భట్టికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఈనెల ఎనిమిదో తారీఖున సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ సరూర్ నగర్ మైదానంలో జరిగే నిరుద్యోగ సభను విజయవంతం చేయాలని, నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులను, విద్యార్థులను నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవి పిలుపునిచ్చారు. కొత్త బస్టాండ్ లోని రాజీవ్ భవన్ లో పత్రికా సమావేశం నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి రవి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గత తొమ్మిది సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఏర్పడిన అనంతరం తెరాసా పరిపాలనలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామినిచ్చిగడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కేవలం 30 వేల ఉద్యోగాలను అది కూడా పోలీస్ ఉద్యోగాలను మాత్రమే రిక్రూట్ చేశారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఎదురు తిరిగిన ప్రజాస్వామ్య వాదులపైన, విద్యార్థుల పైన ,నిరుద్యోగుల పైన కార్మికుల పైన, కర్షకుల పైన నిర్బంధాన్ని చేస్తున్నదని వారు ఆరోపించారు. ఇంతవరకు గ్రూపు 1 ఉద్యోగ నియామకాన్ని సక్రమంగా నిర్వహించకపోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఈ రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా కూడా వాటిని భర్తీ చేయక నిరుద్యోగుల ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు టీఎస్పీఎస్సీ వద్ద ఎన్రోల్మెంట్ చేసుకొని ఉన్నారని వారికి ఉద్యోగ అవకాశాలు ఈ ప్రభుత్వం కల్పించకపోగా , రెండవసారి అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3016 నిరుద్యోగ భృతి చెల్లిస్తానన్న కెసిఆర్ మాటలు వట్టి నీటి మీద మూటల్ల ఉన్నాయని, తద్వారా గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు ఉన్న భూమిని అమ్ముకుని, అప్పు, సప్పుచేసి సంవత్సరాల తరబడి కోచింగ్ లు తీసుకుంటూ ఉన్నా కూడా నిరుద్యోగుల పట్ల కపట ప్రేమ ఉన్న ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలు అగమ్య గోచరంగా రోడ్డుమీద పడిందని వారు ఆరోపించారు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో విద్య వ్యవస్థ పనితీరు చాలా దారుణంగా ఉందని టెన్త్ క్లాస్ మొదలుపెడితే టీఎస్పీఎస్సీ ప్రశ్నా పత్రాల వరకు అన్ని లీకులు చేసుకుంటూ అటు విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ బిఆర్ఎస్ సర్కార్ లీకేజీల సర్కార్గా పేరుగాంచిందని వారు ఆరోపించారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో నలిగిపోయి అగమ్య గోచరంగా మారిన నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపడం కోసం రేపు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు చేయబోయే మేలుని గురించిన నిరుద్యోగ డిక్లరేషన్ ను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సరూర్ నగర్ బహిరంగ సభలో ప్రకటన చేయబోతున్నారు అని వారు తెలిపారు. కావున పెద్ద సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నిరుద్యోగ సభకు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

# వద్దిరాజు నారాయణ, వెంకటనర్సమ్మ పుణ్య దంపతులకు ఘన నివాళులు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

స్వర్గీయ వద్దిరాజు నారాయణ, వెంకటనర్సమ్మ పుణ్య దంపతులకు వారి వంశస్తులు, బంధుమిత్రులు ఘన నివాళులర్పించారు.వద్దిరాజు వెంకటనర్సమ్మ 9వ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం ఇనుగుర్తిలో కుమారులు,కోడళ్లు కిషన్-శశిరేఖ, దేవేందర్-ఇందిర,రవిచంద్ర-విజయలక్ష్మీ, వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ఆబ్ధికం పెట్టి, అటుతర్వాత పిండాలను కుమారులు గంగమ్మ తల్లికి సమర్పించారు.తమ వ్యవసాయ క్షేత్రంలో నెలకొల్పిన తల్లీదండ్రుల చిత్రపటాలకు పూలు జల్లి,విగ్రహాలకు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి శ్రద్ధాంజలి ఘటించారు.తమ కుటుంబం ఉన్నతికి వారు చేసిన కృషిని,త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆ తర్వాత వద్దిరాజు సోదరులు 65మంది బ్రహ్మణులకు స్వయంపాకంతో పాటు దక్షిణ అందించారు.తమ మాతృమూర్తి వెంకటనర్సమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఇనుగుర్తి,ఆ పరిసర గ్రామాలకు చెందిన 2వేల మంది హాజరయ్యారు.ఈ



సందర్భంగా ఎంపీ రవిచంద్రను పలువురు పంచాయతీ కార్యదర్శులు కలిసి తమ సర్వీసు క్రమబద్ధీకరణ గురించి సహకరించాల్సిందిగా కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.పలువురు మహిళలు, పేదలు ఎంపీ వద్దిరాజుకు తమ కష్టాలు విన్నవించుకోగా, వారికి అక్కడికక్కడే ఆర్థిక సాయమందించారు.నారాయణ, వెంకటనర్సమ్మలకు వారి కూతురు, అల్లుడు శీలం లక్ష్మీ-సత్యనారాయణ, కుమారులు వద్దిరాజు పెద వెంకటేశ్వర్లు-పద్మ, వద్దిరాజు మోహన్-వాసవిలు శ్రద్ధాంజలి ఘటించారు.అలాగే, ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్నూరుకాపు ప్రముఖులు నాగేందర్ బాబు,ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్, సోంనారాయణ, ఇనుగుర్తి సర్పంచ్ రాంమూర్తి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్లు మర్రి రంగారావు, వద్దిరాజు శ్రీనివాస్,ధీకొండ వెంకన్న గౌడ్, భద్రి గోరెంట్ల,వేం రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్,బానోతు రవి,రవినాయక్ తదితరులు ఆ పుణ్య దంపతులకు నివాళు లర్పించారు.



# పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా ఉంచాలి

## పాలేరులో మరుగుదొడ్లను ప్రారంభించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి..

(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి మండలం, పాలేరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్ ను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. జనరల్ ఫండ్స్తో నిర్మాణం చేసిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ప్రజలు పబ్లిక్ టాయిలెట్స్ లను అవాయిడ్ చేస్తా ఉంటారని, పరిశుభ్రత లోపం, పబ్లిక్ టాయిలెట్స్ ప్రాంగణం శుభ్రంగా లేకపోవడం వల్ల ప్రజలు దూరంగా ఉంటారని అన్నారు. అందుకే ప్రజా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. తద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటాయని, టాయిలెట్లు ఎప్పటికి అప్పుడు శుభ్రంగా ఉంచాలని సర్పంచ్ యడవల్లి మంగమ్మను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శీలం ఉపేంద్రమ్మలచ్చయ్య, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ తదితరులు హాజరైయ్యారు.




# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి : ఎస్పీ వినీత్.జి ఐపిఎస్

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురం నందు ఘనంగా ప్రారంభమైన డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్

(భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్)

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురం నందు డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ సతీసమేతంగా పాల్గొన్నారు. గౌరవ అతిథిగా ఇండియన్ నేషనల్ వాలీబాల్ మాజీ ఆటగాడు పాలడుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఎనిమిది ప్లాటూన్స్ తో స్పోర్ట్స్ కమాండర్ ఆర్ఐ దామోదర్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ పెరేడ్ ను నిర్వహించారు.ముందుగా గౌరవ అతిథి మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ఒత్తిడితో విధులు నిర్వర్తించే పోలీసులకు జిల్లా ఎస్పీ గారు స్పోర్ట్స్ మీటిని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.నిత్యం మనిషి జీవితంలో క్రీడలు ఒక భాగంగా ఉండాలని అన్నారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని,ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో నిత్యం సాధన చేస్తూ ఉండడం వలన దైనందిన కార్యక్రమాల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొనవచ్చని అన్నారు.జిల్లాలో మొదటిసారిగా ఈ స్పోర్ట్స్ మీట్ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఘనంగా ఈ ఏర్పాట్లను చేసిన ఆర్మడ్ రిజర్వు అధికారులను అభినందించారు.అనంతరం స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా పావురాలను,బెలూన్లను గాలిలోకి వదిలారు.పోలీసు అధికారులు, సిబ్బందికి మూడు రోజులపాటు జరగనున్న ఈ స్పోర్ట్స్ మీట్లో 100 మీటర్ల పరుగు పందెం,200 మీటర్ల పరుగు పందెం,4ఐ100 రిలే,వాలీ బాల్,టగ్ ఆఫ్ వార్,డిస్కస్ త్రో,షాట్ ఫుట్,షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది.జిల్లాలోని ఐదు పోలీస్ సబ్ డివిజన్ల నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ స్పోర్ట్స్ మీట్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్, డీఎస్పీలు రెహమాన్, రమణ మూర్తి, రాఘవేంద్రరావు మరియు జిల్లాలో పని చేసే పోలీసు అధికారులు,సిబ్బంది,మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ జాప్యం చేస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి..

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో వరి ధాన్యం సేకరణ, రవాణా చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం మంత్రి విడివోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లతో ధాన్య సేకరణపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ధాన్య సేకరణ, రవాణా పట్ల అధికారుల అలసత్వంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే చాలా ఆలస్యం చేశారని, రైతులు తమ ధాన్యాన్ని సేకరణ కేంద్రాలకు తీసుకువస్తే సేకరించకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాగు కాగా దాదాపు 2లక్షల పై చిలుకు ధాన్యం సేకరణ కేంద్రాలు వస్తుందని అంచనా ఉందని, ఇప్పటి వరకు కేవలం 30వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరణ జరిగిందని మంత్రి తెలిపారు. ధాన్యం సేకరణ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నదని, కొన్ని చోట్ల అకాల వర్షాలు కొనసాగుతుండడంతో సేకరణకు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని అధికారులు మంత్రికి వివరించారు. భారత ఆహార సంస్థ గోడౌన్ ల వద్ద కొంత ఆలస్యం జరుగుతుందని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఎందుకు ఆలస్యం జరుతుందని అధికారులను నిలదీశారు. గోడౌన్ ల వద్ద నిల్వ సామర్థ్య లేదని, ధాన్యం సర్దుబాటు చేయడం వల్ల ఆలస్యం జరుగుతుందని అధికారులు నివేదించారు. అందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, రఘునాధపాలెం మండలం జింకల తండా వద్ద గల 20వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ ను వినియోగించుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఎఫ్సిఐ జనరల్ మేనేజర్ తో ఫోన్ లో మాట్లాడి తక్షణమే జింకల తండా వద్ద గల గౌడౌన్ లో నిల్వ చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. స్పందించిన జిఎం తక్షణమే అనుమతులు ఇస్తామని తెలిపారు. రానున్న 3 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అకాల వర్షాలు కురవడం, పంటలు తడిసిపోవడంపై రైతులు ఆందోళనలో ఉన్నారని, వారి ధాన్యంను అమ్ముకునేందుకు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని మంత్రి రైతులకు భరోసానిచ్చారు. మామూలు వరిధాన్యానికి చెల్లించిన ధరనే తడిసిన ధాన్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.



వ్యవసాయాన్ని కాపాడుతూ రైతుల కష్టాల్లో భాగస్వామ్యం పంచుకోవడమే ప్రభుత్వంగా మా బాధ్యత అని, అందుకు అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జులై మొదటి వారంలోగా ధాన్య సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రక్రియ లో భాగస్వామ్యం అవుతున్న వారందరితో వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేయాలని, ఏ దశలో ఎటువంటి సమస్య వచ్చిన దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి, రైతు కుటుంబాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యాచరణ దేశానికే ఆదర్శంగా ఉహించని రీతిలో సత్ఫలితాలను అందిస్తున్నదన్నారు. రైతుల కోసం చిత్తశుద్ధితో దృఢసంకల్పంతో కార్యాచరణ అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ దేశంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని, ఇటువంటి పరిస్థితుల్లో ఊహించని విధంగా అకాలంగా కురుస్తున్న వడగండ్ల వానలు ఎడతెరిపిలేకుండా కొనసాగుతుండడం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో యాసంగి వరి ధాన్యం తడుస్తున్న నేపథ్యంలో రైతన్నల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకుని, తడిసిన వరి ధాన్యాన్ని కూడా సేకరించాలని నిర్ణయించిడం జరిగిందన్నారు. వీలయినంత త్వరగా ఒక్క గింజకూడా పోకుండా వరిధాన్య సేకరణ పూర్తి చేయాలని, రైతన్నలు ఏమాత్రం ఆందోళన చెందవద్దని మంత్రి స్పష్టం చేశారు ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్, డిఆర్డీవో విద్యా చందన, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి విజయ కుమారి, జిల్లా రవాణా అధికారి తోట కిషన్ రావు, అదనపు డీసీపీ సుభాష్ చంద్ర బోస్, ఏసిపి గణేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేందర్, జిల్లా పౌర సరఫారాల మేనేజర్ సోములు, ఏఎంటి వి నర్సింహ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ పి. సునీత, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వర రావు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు భద్రం, బోయపాటి వాసు, సత్యం బాబు తదితరులు ఉన్నారు.



## క్రీడాల్లో తెలంగాణ ముందుండాలనేదే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యానికి ఇది తార్కాణమని, ప్రతిభ కల్గిన ప్లేయర్లను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం అందుకు తగ్గట్లు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోకుండా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మించిన మూడు టెన్నిస్ కోర్టుల ద్వారా క్రీడాకారులు మంచి శిక్షణ పొంది జాతీయ స్థాయిలో ఖమ్మం జిల్లా ప్రతిష్టను దేశ స్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. పటేల్ స్టేడియంలో ఇప్పుడు అన్ని క్రీడలకు వేదిక గా మారిందని, స్టేడియంకు కొత్త సౌకర్యాలు జోడించి అందమైన కళాఖండాలతో కొత్త రూపురేఖలు సంతరించుకున్నాయని అన్నారు. కోటి రూపాయలతో కార్యాలయ స్థలం, రూ.25 లక్షలతో స్కేటింగ్ రింక్, స్టేడియంలో క్రికెట్ టర్ఫ్ వికెట్, అథ్లెటిక్స్ సాండ్ ట్రాక్, అథ్లెటిక్స్ ఇండోర్ స్టేడియం ఇలా అనేక క్రీడలకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసుకున్నాం అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన అనేక సౌకర్యాలు లేక అస్తవ్యస్తంగా ఉండేదని అన్నారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత చాలా దృఢ సంకల్పంతో నిశ్చయించామన్నారు. స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ఖమ్మంను స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలనుకుంటున్నాను అన్నారు. ఇక్కడ చాలా మంది ప్రతిభావంతులైన ఆటగాళ్ళు ఉన్నారని వారి ప్రతిభకు పదును పెట్టడానికి వారికి కావాల్సింది మంచి సౌకర్యాలు కల్పించి క్రీడాకారుల కోసం వసతిని అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కలెక్టర్ వీ.పి..గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, సుడా చైర్మన్ విజయ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా క్రీడా అధికారి పరందామ రెడ్డి, పీఆర్ఏఈ ఆదిత్య రాజ్, కార్పొరేటర్ చావా నారాయణ రావు, పగడాల నాగరాజు, కిసాన్ శ్రీనివాస్, మద్దినేని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మ గౌరవం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం..

- పేదల ఇళ్లకు పట్టాలు కల్పించడం ఇదే తొలిసారి
- మీ జాగా ను మీకే ఇస్తున్నాం..
- ఒకే డివిజన్ లో 424 మందికి పట్టాలు..

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

పేదలకు శాశ్వత నివాస యోగ్యం కల్పించి, వారి ఆత్మగౌరవం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 17వ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలవకట్టపై నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్.58%ఒ%59 ద్వారా మంజూరైన పట్టాలను శనివారం బృందావనం గార్డెన్స్ నందు మంత్రి పువ్వాడ లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన జి.ఓనెం.58, 59 పథకం క్రింద ఖమ్మం నగరంలో ప్రభుత్వ స్థలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నివాసాలకు వారికి పూర్తి హక్కు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం లోనే మొదటిగా జి.ఓనెం. 58, 59 పథకం క్రింద పెద్ద ఎత్తున పట్టాలు సిద్ధం చేసి మునుపెన్నడూ లేని విధంగా ఈ పథకం ద్వారా శాశ్వత ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిందన్నారు. ఈ పథకం ద్వారా ఖమ్మం నగరంలో 2800 మందికి ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి అక్కడే స్థిర నివాసం ఉండేందుకు హక్కు పత్రాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని అన్నారు. గడువు ముగిసినప్పటికీ మంత్రుల విజ్ఞప్తి మేరకు ఈ నెల మళ్ళీ పొడిగించడం జరిగిందని, మిగిలి ఉన్న వారు ధరఖాస్తు చేసుకోవాలని మళ్ళీ ఇలాంటి అవకాశం రాదని స్పష్టం చేశారు. ఒకే సారి డివిజన్ లో ఇంత పెద్ద ఎత్తున పేదలకు పట్టాలు ఇవ్వడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నరు. వేల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేయొచ్చు గాకా... కానీ పేదలకు శాశ్వత నివాసం కల్పిస్తూ ఇలాంటి పనులు చేయడం ద్వారా జీవితానికి ఒక సంతృప్తిని ఇస్తుందన్నారు. ఒకప్పుడు ఖమ్మం నేడు ఖమ్మం ఎలా ఉంది.. కనీసం ప్రయాణించడానికి రోడ్లు సరిగా లేక, విద్యుత్ దీపాలు లేక, త్రాగునీరు లేక, అధ్వానంగా ఉన్న సైడుకాల్వలు ఇలాంటి మరెన్నో సమస్యల నుండి నేడు ఖమ్మం నగరంలో హైదరాబాద్ నగరంలోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి తరహాలో రూ.180 కోట్లతో నగరంలో



మున్నేరు పై కేబుల్ బ్రిడ్జి త్వరలో కట్టుకోబోతున్నమని గుర్తు చేశారు. ఇది ఎవరైనా ఊహించి ఉంటారా... అని అన్నారు. ఇన్ని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మనం కాపాడుకోవాలని మళ్ళీ ముఖ్యమంత్రి గా కేసీఅర్ నే గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ధనాల రాధ కొండయ్య, గజ్జెల లక్ష్మీ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ శ్వేత, ఎంఆర్వో శైలజ, ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, పాలడుగు పాపారావు, ధనాల శ్రీకాంత్, మాటురి లక్ష్మీనారాయణ, నీలం కృష్ణ, వడ్డెల్లి లెనిన్, మస్తాన్, కన్నం ప్రసన్న తదితరులు ఉన్నారు.

## కర్ణాటక ఎన్నికల ప్రచారంలో బీపీ నాయక్

### రాయచూర్‌లో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ అవసరం

**తల్లాడ మే06 (విజయం న్యూస్)**

రాయచూర్ గెలిపించి మోడీకి గిఫ్ట్ గా ఇవ్వండి. మీ నిధులు మీకే వస్తాయ్ కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాయచూరు గ్రామీణ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి తిప్పరాజు హవల్దర్ విజయాన్ని కాంక్షిస్తూ బాపుర్ తండా, జులుంగేరే లాంటి మారుమూల తండాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో వైరా అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు బీపీ నాయక్ పాల్గొన్నారు. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు రవీందర్ నాయక్, గిరిజన కుల పెద్దలతో కలిసి గిరిజన తండాలు తిరుగుతూ, గిరిజన సమస్యలను స్థానిక రచ్చబండల ద్వారా తెలుసుకుంటూ, గిరిజన ఆటపాటలతో అందర్నీ ఉత్సాహపరుస్తూ బిజెపికే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మీ నిధులు మీకు రావాలంటే, మనకు ఇల్లు మన దేవుడికి గుడి కావాలంటే బీజేపీని గెలిపించండి. అభివృద్ధి జరగాలంటే బీజేపీకే ఓటేయండి రాయచూరులో ఈసారి బిజెపికి ఓటేసి గెలిపించి ట్రిపుల్ ఇంజన్ సర్కార్ తో మోదీకి గిఫ్ట్ ఇవ్వండి. రాయచూరు గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం అని పిలుపునిస్తూ స్థానిక ఓటర్లను బీజేపి వైపునకు ఆకర్షించేందుకు బీపీ నాయక్ తన వంతు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ. మే నెల 10న జరగబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ బాక్స్ బద్దలయ్యేలా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీని గెలిపించండి. ఒక్కొక్కరు వంద ఓట్లు వేయించండి. రాయచూర్ బీజేపీ అభ్యర్థి తిప్పరాజును ఎమ్మెల్యేగా గెలిపించండి. రాష్ట్ర బిజెపి ఆయనను మంత్రిని చేస్తుంది. ఈ ప్రాంతంలో బీజేపీకి ఓటేయకపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిధులిస్తున్నాయి. అయినా స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్కడ అభివృద్ధి జరగకుండా అడ్డుకుంటున్నాడు. అట్లాంటప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలని బీపీ నాయక్ ఓటర్లను ప్రశ్నించారు.

